నూతన ధర్మాలను పొందేవి.. కఠినంగా ఉండేవి

శిలలు

- వివిధ ఖనిజాల సమ్మేళనం శిల. అనేక ఖనిజాల సమూహం వల్ల శిల ఏర్పడుతుంది. అదే విధంగా మూలకాల సమూహం వల్ల ఖనిజం ఏర్పడుతుంది. శిలలు విచ్ఛిన్నం కావడం వల్ల నేల ఏర్పడుతుంది.
- శిలల గురించి అధ్యయనం చేసే శాస్త్రం పేరు – పెట్రాలజీ
- శిలలు వాటి ఉద్భవ విధానం, భౌతిక ధర్మాల ఆధారంగా 3 రకాలుగా విభజించడమైంది.
  1. అగ్ని శిలలు
  2. అవక్షేప శిలలు
  3. రూపాంతర శిలలు

అగ్ని శిలలు

- Ignis అంటే లాటిన్ భాషలో అగ్ని అని అర్థం.
- అగ్ని పర్వత ప్రక్రియ భూమిపై ప్రథమంగా ఏర్పడిన శిలలు కాబట్టి వీటిని 'ప్రథమ శిలలు'' అని కూడా అంటారు.
- భూ అంతర్భాగంలోని శిలాద్రవం ఉపరితలానికి చేరి ఘనీభవించడం వల్ల ఏర్పడిన శిలలను అగ్నిశిలలు అంటారు.
- అగ్ని శిలలో సిలికా 80% వరకు ఉంటే ఆమ్ల శిలలు అని అంటారు. ఉదా: గ్రానైట్ శిలలు.
- అగ్ని శిలలో సిలికాపాళ్లు 40% లేదా 40% కన్నా తక్కువగా ఉంటే వాటిని మౌలిక శిలలు లేదా క్షార శిలలు అంటారు.
- ఉద్గమ శిలలు : శిలాద్రవం భూ ఉపరితలానికి వచ్చి చల్లారి ఘనీభవించడం వల్ల ఏర్పడే శిలలు
  ఉదా : ఐసాల్ట్, అండిసైట్, రియొలైట్
- అంతర్గమ శిలలు : శిలాద్రవం భూ ఉపరితలానికి కొంచెం దిగువ భాగంలోని రాతి పొరల మధ్య ఘనీభవించటం వల్ల ఏర్పడే శిలలు. ఉదా : గ్రానైట్, గాబ్రో
- పాతాళ శిలలు : భూమిలోపల శిలాద్రవం నెమ్మదిగా చల్లారి ఘనీవించడం వల్ల ఏర్పడుతుంది. అందువల్ల పెద్ద పెద్ద స్ఫటికాలు ఉంటాయి.
- ఇవి రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛోటానాగపూర్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌ల్లో విస్తృతంగా ఉన్నాయి.
- డైక్ శిలలు: శిలాద్రవం ఉపరితలానికి వస్తూ మార్గమధ్యలో స్తంభం మాదిరిగా నిటారుగా ఘనీభవించడం వల్ల ఏర్పడతాయి. ఈ శిలల్లో స్ఫటికాలు చిన్నవిగా ఉంటాయి.

బాతోలిక్ శిలలు

- అంతర్గమ అగ్నిశిలలో అత్యంత పెద్ద శిలా స్వరూపాలను బాతోలిక్‌లు అంటారు. బాతోలిక్‌ల్లో చిన్న వాటిని బాస్, స్టాక్, నెక్ అంటారు.
- ప్రపంచంలోనే అతిపెద్ద బాతోలిక్ – అమెరికాలోని ఇడోహో

లాకోలిత్ శిలలు

- అంతర్భాగంలోని శిలాద్రవం ఉపరితలానికి చేరే మార్గంలో డోమ్ ఆకారంగా ఘనీభవించిన శిలలు

సిల్ శిలలు

- శిలాద్రవం రెండు సమాంతర పొరల మధ్య చొచ్చుకుని ఘనీభవించగా ఏర్పడిన శిలలను సిల్ అంటారు.

అవక్షేప శిలలు

- అవి ప్రథమ శిలల నుంచి ఏర్పడినందున అంతర శిలలు అని పిలుస్తారు. పొరల రూపంలో ఉన్నందున స్తరిత శిలలు అని పిలుస్తారు.
- ఇవి తక్కువ కాఠిన్యం కలిగి స్ఫటికాలు లేకుండా పొరలు పొరలుగా ఉంటాయి. వీటిలో శిలాజాలు ఉంటాయి. వీటిపై కెరటాల గుర్తులు ఉంటాయి.
- భూమిపై లభించే శిలల్లో 75% అవక్షేప శిలలే.

రూపాంతర శిలలు

- అగ్ని శిలలు లేదా అవక్షేప శిలలు అధిక ఉష్ణోగ్రత లేదా అధిక పీడన ప్రభావాలకు లోనైనపుడు అవి తమ సహజసిద్ధ ధర్మాలను కోల్పోయి నూతన ధర్మాలను పొందడం ద్వారా ఏర్పడే శిలలే రూపాంతర శిలలు. వీటిని పరివర్తన శిలలు అని కూడా అంటారు.
- ఇవి చాలా కఠినంగా ఉంటాయి. వీటిలో అతుకులు, పగుళ్లు ఎక్కువ.

మాతృశిల – రూపాంతర శిల

1. గ్రానైట్	సిస్
2. సున్నపురాయి	మార్బుల్ (పాలరాయి)
3. ఇసుకరాయి	క్వార్ట్జ్
4. షేల్	పలకరాయి
5. బొగ్గు	గ్రాఫైట్, వజ్రం

వికోశీకరణం:

- చలనరహితంగా ఉన్న పెద్ద పెద్ద పర్వతాలు, పీఠభూములు మొదలైన ఎత్తయిన భూభాగాలు కృశించి శిథిలం చేయబడి క్రమంగా విచ్ఛిన్నమై పోయే ప్రక్రియను వికోశీకరణం అంటారు.
- వికోశీకరణంలో క్రమక్షయం, శిలా శైథిల్యం అనే రెండు ప్రక్రియలు ఇమిడి ఉన్నాయి.

క్రమక్షయం

- భూగోళంపైన శిలలు, రకరకాల ప్రక్రియల ద్వారా శిథిలమై క్రమక్రమంగా క్షయం చెందడాన్ని క్రమక్షయం అంటారు.
- నదులు, హిమానీనదాలు, పవనాలు మొదలైనవి వాటి క్రమక్షయం చేసే బాహ్య శక్తి ఏజెంట్లను క్రమక్షయం ఏజెంట్లు/క్రమక్షయం కారకాలు అంటారు.
- క్రమక్షయ కారకాలు

కారకం — క్రమక్షయానికి అవలంబించే పద్ధతి

1. నదులు — భక్షణ, ఘర్షణ, రాపిడి, జలోత్పాదన చర్య
2. హిమానీ నదాలు — ఉత్పతనం, గుంతలు చేయడం
3. పవనాలు — ఎగురవేత, అపఘర్షణ, రాపిడి
4. అంతర్భూజలం — ఘర్షణ, ద్రావణీకరణం

గార్జ్

- నదీ క్రమక్షయం వల్ల ఏర్పడే నిట్టనిలువు గోడలు కలిగిన ఇరుకైన లోయలను గార్జ్‌లు అంటారు.

ఉదా: గోదావరి నదికి ఆదిలాబాద్ జిల్లా పాపికొండల్లో బైసన్‌గార్జ్ కలదు

అగాధ దరులు

- శుష్క ప్రాంతాల్లో నదులు జరిపే అధోముఖ కోత వల్ల ఏర్పడే V ఆకారపు లోయలను అగాధ దరులు అంటారు. ఇవి గార్జ్‌ల కంటే ఎక్కువ లోతు కలిగిన అగాధ లోయలు

ఉదా: 1. అమెరికాలోని కొలరాడో నదికి గల 'గ్రాండ్ కాన్యన్' ప్రపంచంలోనే పెద్దది. దీని లోతు 2కి.మీ. పొడవు 320 కి.మీ
2. పెన్నా నదికి కడప జిల్లాలో గండికోట వద్ద ఒక అగాధ దరి ఉంది.

జలపాతాలు

- నదీజలాలు తమ ప్రవాహ దిశలో అకస్మాత్తుగా పతనం చెందినట్లయితే వాటిని జలపాతాలు అంటారు.

ప్రపంచ ప్రసిద్ధ జలపాతాలు

- ప్రపంచంలో అత్యంత ఎత్తయిన జలపాతం – ఏంజెల్స్ (వెనిజులా)
- ప్రపంచంలో అతిపెద్ద జలపాతం నయాగరా (ఇది కెనడా, అమెరికా సరిహద్దులో ఉంది)
- కుకెనాస్ — వెనిజులా
- విక్టోరియా — జాంబియా

ఇండియాలో ప్రసిద్ధ జలపాతాలు

- భారతదేశంలోకెల్లా ఎత్తయిన జలపాతం – జెర్సప్పా లేదా జోగ్ జలపాతం. కర్ణాటకలోని శరావతి నదిపై ఉంది.
- శివ సముద్ర జలపాతం – కావేరి నదిపై (కర్ణాటక)
- కపిల్‌ధారా జలపాతం – నర్మదా నదిపై (మధ్యప్రదేశ్)
- యన్నా జలపాతం – మహాబలేశ్వర్ నదిపై (మహారాష్ట్ర)
- దుడుమా జలపాతం – మాచ్‌ఖండ్ నదిపై ఉంది
- దూద్‌సాగర్ జలపాతం – గోవా
- తెలంగాణ రాష్ట్రంలో ఎత్తయిన జలపాతం – కుంతాల జలపాతం. ఆదిలాబాద్ జిల్లాలో కడెం నదిపై ఉంది.

దుముకుడు మడుగు

- జలపాతంలో పై నుంచి నీరు దుమికిన చోటు క్రమక్రమంగా కోతకు గురవుతుంది. అక్కడ మడుగులుగా తయారవుతుంది. దీన్నే దుముకుడు మడుగు అంటారు.

రాపిడ్స్ (ఎత్తిపోతలు)

- నదీ ప్రారంభ దశలో కొన్నిచోట్ల శిలలు అధికంగా ఉన్నప్పుడు నదీ జలాలు దూకుతూ ప్రవహిస్తాయి. వీటినే రాపిడ్స్ లేదా ఎత్తిపోతలు అంటారు.
- భూపటలంలో భూ ఉపరితలం నుంచి కిందకు 60 కి.మీ మందం కలిగిన పొర ఉన్న పదార్థంలో దాదాపు 99% మూలకాలు ఉంటాయి.

పర్వతాలు

- భూమి ఉపరితలం నుంచి 900 మీటర్ల కంటే ఎత్తయిన భూ స్వరూపాన్ని పర్వతం అని పిలుస్తారు. భూ స్వరూపాలన్నింటిలోకి పర్వతాలు మానవునికి అత్యంత ప్రధానమైనవి. పర్వతాలు ప్రపంచంలో 1/5 వ వంతు భూభాగాన్ని ఆక్రమిస్తున్నాయి. ప్రపంచ పర్వతాలు ఏర్పడ్డ విధానాన్ని అనుసరించి పర్వతాలు ప్రధానంగా 6 రకాలు అవి :
  1.అగ్నిపర్వతాలు 2. కలశ పర్వతాలు
  3. ముడుత పర్వతాలు 4. ఖండ పర్వతాలు
  5. పీఠభూమి పర్వతాలు 6. అవశిష్ట పర్వతాలు

పీఠభూములు

- భూమి ఉపరితలం నుంచి 600 మీటర్ల కంటే తక్కువ ఎత్తు ఉండి అన్ని వైపులా ఏటవాలు అంచులు ఉన్న భూ స్వరూపాన్ని పీఠభూమి అంటారు.

పర్వతాంతర పీఠభూములు

- పర్వతాల మధ్య ఉన్న పీఠభూమిని పర్వతాంతర పీఠభూమి అంటారు. **ఉదా :** టిబెట్ పీఠభూమి, ఆల్టిప్లానో పీఠభూమి, (పెరూ–బొలీవియాల మధ్య)

గిరిపాద పీఠభూములు

- పర్వతాల పాద భాగంలో ఏర్పడిన పీఠభూములను గిరిపాద పీఠభూములు అంటారు. ఉదా : అపలేచియన్ పీఠభూమి (ఉత్తర అమెరికా), పెటగోనియా పీఠభూమి (దక్షిణ అమెరికా)

లావా పీఠభూములు

- అగ్ని పర్వతం విస్ఫోటనం చెందినప్పుడు లావాలోని క్షార లావా వల్ల ఏర్పడే పీఠభూములు ఉదా: కొలంబియా పీఠభూమి (ఉత్తర అమెరికా), డెక్కన్ పీఠభూమి (భారత్), 'సెర్రాజెరాల్' పీఠభూమి (బ్రెజిల్ అట్లాంటిక్ మహాసముద్ర తీర ప్రాంతం)

మైదానాలు

- సముద్ర మట్టం కంటే సుమారు 160 మీటర్లు ఉండే సువిశాల, సమతల పల్లపు ప్రాంతాలను మైదానాలు అంటారు. ఉదా : అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో నయాగరా మైదానం

ఎడారులు

- ప్రపంచంలో ఎడారులన్నీ ఖండాల పశ్చిమ భాగంలోనే ఏర్పడ్డాయి.

ఆఫ్రికా ఖండం

1. **సహారా ఎడారి :** ప్రపంచంలో అతిపెద్ద ఉష్ణ మండల ఇసుక ఎడారి. ఆఫ్రికా ఖండంలో ఉత్తర ఆఫ్రికాలో ఉంది
2. **కలహారి ఎడారి :** ఇది ఆఫ్రికా ఖండంలోని దక్షిణ భాగంలో ఉంది. వజ్రాలు, బంగారు గనులకు ప్రసిద్ధి
3. **లిబియా ఎడారి :** ఆఫ్రికా ఖండంలో ఉత్తరాన ఉంది. ప్రపంచంలోనే అత్యధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతం.

ఆసియా ఖండం

1. **అరేబియా ఎడారి :** ప్రపంచంలో మూడో అతి పెద్ద ఎడారి. ఆసియా ఖండంలో పశ్చిమ భాగంలో ఉంది.
2. **గోబి ఎడారి :** ప్రపంచంలో అతిపెద్ద శీతల ఎడారి. ఆసియా ఖండంలో పెద్ద ఎడారి. చైనా, మంగోలియాల్లో విస్తరించి ఉంది.
3. **థార్ ఎడారి :** దక్షిణాసియాలోని భారత్ –పాక్‌ల మధ్య విస్తరించింది. భారత్‌లో పెద్ద ఎడారి.
4. **ఇరానియన్ ఎడారి :** మధ్య ఆసియా ప్రాంతం

దక్షిణ అమెరికా

1. **అటకామా ఎడారి :** చిలీ, పెరూల్లో విస్తరించి ఉన్న అత్యంత పొడి వాతావరణం గల శీతల ఎడారి. నైట్రేట్‌లకు ప్రసిద్ధి.
2. **పెటగోనియా ఎడారి :** అర్జెంటీనాలో విస్తరించింది. గొర్రెల పెంపకానికి ప్రసిద్ధి.

ఉత్తర అమెరికా :

1. **సోనోరాన్ ఎడారి :** కాలిఫోర్నియా, మెక్సికో, అరిజోనాల్లో విస్తరించి ప్రపంచంలో అతి శుష్క ప్రాంతమైన 'డెత్ వ్యాలీ' (మృతలోయ) ఇక్కడ ఉంది.
2. **కొలరాడో ఎడారి :** మెక్సికో, అరిజోనాల్లో విస్తరించిన శీతల ఎడారి

ఆస్ట్రేలియా :

1. **ఆస్ట్రేలియా ఎడారి :** ప్రపంచంలో రెండో అతి పెద్ద ఎడారి. ఆస్ట్రేలియాకు పశ్చిమంగా ఉంది
- **ఐరోపా :** ఎడారులు లేని ఖండం

ముఖ్యమైన పీఠభూములు (ఖండాల వారీగా)

ఖండం	ముఖ్యమైన పీఠభూములు	ఉనికి
ఆసియా	1. పామీర్ పీఠభూమి	మధ్య ఆసియా
	2. టిబెట్	భారత్ – చైనా
	3. దక్కన్ పీఠభూమి	భారత్
	4. అరేబియా	పశ్చిమాసియా
	5. మంగోలియా	మధ్య ఆసియా
	6. ఆసియా మైనర్	ఇరాన్
	7. అనటోలియా	టర్కీ
ఆఫ్రికా	1. కటంగా పీఠభూమి	కాంగో
ఉత్తర అమెరికా	1.పిడ్‌మాంట్	తూర్పు అమెరికా
	2. లాబ్రడార్	కెనడా
	3. కొలరాడో	నైరుతి అమెరికా
	4. యొకాన్	వాయవ్య అమెరికా
	5. కొలంబియా	బొలీవియా
దక్షిణ అమెరికా	1. బొలీవియా	
యూరప్	1. సైబీరియన్ ఉత్తర ఆసియా పశ్చిమ యూరప్	స్పెయిన్

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో...

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్

విద్య, ఉద్యోగ సమాచారం

టీహెచ్‌డీసీలో....

మినీరత్న కంపెనీ టీహెచ్‌డీసీ ఇండియా లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 61
- పోస్టులు: మేనేజర్, సీనియర్ మేనేజర్, సీనియర్ మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 16
- వెబ్‌సైట్: www.thdc.co.in

నాల్కోలో...

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (నాల్కో)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 17
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జీఎం
- విభాగాలు: మైనింగ్, ఫైనాన్స్, సివిల్, హెచ్ అండ్ ఏ
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.nalcoindia.com

ఫ్యాకల్టీలు...

ఢిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ & అలైడ్ సైన్సెస్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 42
- పోస్టులు: ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఆగస్టు 14
- వెబ్‌సైట్: www.ihbas.delhi.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ, గ్రూప్స్: ఉద్యమచరిత్ర, ప్రాచీన తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

పార్టీ ఫిరాయింపుల నిరోధక నిబంధన ఏ షెడ్యూల్‌లో ఉంది?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ బిట్స్

1. **'ముడుసార్లు తలాక్ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమైంది, ఇది ముస్లిం మహిళా హక్కులను హరిస్తుంది. రాజ్యాంగం కంటే ఏ పర్సనల్ లా కూడా ఎక్కువ కాదు' అని ఏ హైకోర్టు చెప్పింది?**
   ఎ. అలహాబాద్ హైకోర్టు
   బి. బాంబే హైకోర్టు
   సి. ఢిల్లీ హైకోర్టు
   డి. పాట్నా హైకోర్టు
2. **కింది చట్టాల్లో ఏ చట్టం మొదటిసారి భారతీయులకు శాసన సభల్లో ప్రాతినిధ్యం కల్పించింది?**
   ఎ. భారతీయ కౌన్సిల్ చట్టం–1932
   బి. భారతీయ కౌన్సిల్ చట్టం–1909
   సి. భారతీయ కౌన్సిల్ చట్టం–1919
   డి. భారత ప్రభుత్వ చట్టం–1935
3. **2016లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కింది వారిలో ఎవరిని వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్‌గా నియమించింది?**
   ఎ. డి.శ్రీనివాస్
   బి. జూలూరి గౌరీశంకర్
   సి. నారదాసు లక్ష్మణరావు
   డి. బి.ఎస్.రాములు
4. **రాష్ట్ర గవర్నర్ తన చర్యలకు సంబంధించి ఎవరికి జవాబుదారీ?**
   ఎ. రాష్ట్రపతి
   బి. రాష్ట్ర ముఖ్యమంత్రి
   సి. రాష్ట్ర శాసనసభ
   డి. రాష్ట్ర మంత్రి మండలి
5. **లోక్‌సభ, రాజ్య సభలను సంయుక్తంగా సమావేశపర్చేది ఎవరు?**
   ఎ. రాష్ట్రపతి — బి. లోక్‌సభ స్పీకర్
   సి. రాజ్యసభ చైర్మన్
   డి. పార్లమెంట్ వ్యవహారాల మంత్రి
6. **భారత ప్రధానమంత్రిగా నియమించడానికి ఉండాల్సిన కనీస వయస్సు ఎంత?**
   ఎ. 30 సంవత్సరాలు
   బి. 25 సంవత్సరాలు
   సి. 21 సంవత్సరాలు
   డి. 35 సంవత్సరాలు
7. **మంత్రి మండలి సంయుక్తంగా ఎవరికి బాధ్యత వహిస్తుంది?**
   ఎ. రాష్ట్రపతి — బి. లోక్‌సభ
   సి. రాజ్యసభ — డి. ప్రధానమంత్రి
8. **ఉప రాష్ట్రపతి దేనికి పదవీలేత్యా (ఎక్స్‌అఫీషియో) చైర్మన్?**
   ఎ. జాతీయ అభివృద్ధి సంఘం
   బి. రాజ్యసభ — సి. లోక్‌సభ
   డి. నీతి ఆయోగ్
9. **ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల చిహ్నం ఏది?**
   ఎ. ఉదయించే సూర్యుడు
   బి. చీపురు కట్ట
   సి. మోటార్ సైకిల్ — డి. ఏనుగు
10. **భారతదేశంలో ఏ రాష్ట్ర అసెంబ్లీలో ఉభయ సభల శాసన వ్యవస్థ ఉన్నది?**
    ఎ. జార్ఖండ్
    బి. జమ్మూ కశ్మీర్
    సి.ఉత్తరప్రదేశ్ — డి. ఛత్తీస్‌గఢ్
12. **1998లో కింద తెలిపిన రాజ్యాంగ సవరణలో ఏది భారతదేశంలో పంచాయతీ రాజ్ సంస్థల్లో విస్తృతంగా మార్పులను తీసుకువచ్చింది?**
    ఎ. 86వ సవరణ — బి. 25వ సవరణ
    సి. 73వ సవరణ — డి. 44వ సవరణ
13. **పంచాయతీరాజ్ సంస్థలకు ఎన్నికలు ఎవరు నిర్వహిస్తారు?**
    ఎ. జిల్లా కలెక్టర్
    బి. పంచాయతీరాజ్ పాలన శాఖ
    సి. స్వతంత్ర ప్రతిపత్తి గల రాష్ట్ర ఎన్నికల సంఘం
    డి. భారత ఎన్నికల కమిషన్
14. **శాసనసభ ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి (2017 ఎన్నికలకు వెళ్లిన) కింది రాష్ట్రాలను ఆరోహణ క్రమంలో అమర్చండి?**
    ఎ.పంజాబ్, మణిపూర్, గోవా, ఉత్తరప్రదేశ్
    బి.గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరప్రదేశ్
    సి.గోవా, పంజాబ్, మణిపూర్, ఉత్తరప్రదేశ్,
    డి.మణిపూర్, పంజాబ్, గోవా, ఉత్తరప్రదేశ్
15. **మంత్రి మండలికి నేతృత్వం వహిస్తూ లోక్‌సభలో మైనారిటీ సభ్యుల మద్దతు పొందే వ్యక్తి పదవి ఏది?**
    ఎ. రాష్ట్రపతి — బి. ప్రధానమంత్రి
    సి. స్పీకర్ — డి. ప్రధాన న్యాయమూర్తి
16. **భారత రాజ్యాంగానికి అర్థ వివరణ (వ్యాఖ్యానం) తెలిపే అంతిమ అధికారం ఏ వ్యవస్థకు ఉంది?**
    ఎ. లోక్‌సభ — బి. సుప్రీంకోర్టు
    సి. రాష్ట్రపతి — డి. రాజ్యసభ
17. **అండమాన్, నికోబార్ దీవులు ఏ హైకోర్టు న్యాయ పరిధిలోకి వస్తాయి?**
    ఎ. మద్రాసు — బి. బొంబాయి
    సి. కలకత్తా — డి. హైదరాబాద్
18. **పార్లమెంట్ సభ్యుని స్థానిక ప్రాంత అభివృద్ధి పథకాన్ని ప్రారంభించిన ప్రధాన మంత్రి?**
    ఎ. రాజీవ్ గాంధీ
    బి. మన్మోహన్‌సింగ్
    సి. పి.వి. నరసింహారావు
    డి. దేవేగౌడ
19. **జెర్రీ మాండరింగ్ దేన్ని సూచిస్తుంది?**
    ఎ. క్రాస్ ఓటింగ్
    బి. పోలింగ్ బూత్‌ల దురాక్రమణ
    సి. గెలుపు లక్ష్యంగా నియోజకవర్గాల సరిహద్దులు మార్చడం
    డి. ఓ అభ్యర్థికి అనుకూలంగా ఒక వ్యక్తికి బదులు ఇంకో వ్యక్తి ఓటు వేయడం
20. **భారతదేశంలో ఒక రాష్ట్రానికి తొలి మహిళా ముఖ్యమంత్రి?**
    ఎ. జయలలిత
    బి. సరోజిని నాయుడు
    సి. మాయావతి
    డి. సుచేత కృపలాని
21. **329ఏ అధికరణను భారత రాజ్యాంగం ఏ సవరణ ద్వారా తొలగించింది?**
    ఎ. 78 — బి. 79 — సి. 44 — డి. 42
22. **వెనుకబడిన తరగతుల కమిషన్ అధ్యక్షురాలిగా కాకా కాలేల్కర్ నియామకం ఎప్పుడు జరిగింది?**
    ఎ. 1951 — బి. 1953
    సి. 1954 — డి. 1952

23. **భారతదేశం లిఖిత రాజ్యాంగాన్ని ఎప్పుడు ఆమోదించింది?**
    ఎ. 26 నవంబర్, 1949
    బి. 26 జనవరి, 1950
    సి. 15 ఆగస్టు, 1947
    డి. 1 జనవరి, 1948
24. **లోక్‌సభలో స్పీకరు, డిప్యూటీ స్పీకరు లేనప్పుడు సభ కార్యక్రమాల్ని ఎవరు నిర్వహిస్తారు?**
    ఎ. చైర్మన్ — బి. వైస్ చైర్మన్
    సి. ప్యానెల్ స్పీకర్ — డి. వైస్ స్పీకర్
25. **అధ్యక్ష పదవికి అర్హత కానిది ఏది?**
    ఎ. భారత పౌరసత్వం
    బి. 35 ఏళ్లకు తక్కువ కాని వయస్సు
    సి. లోక్‌సభ సభ్యుడిగా ఎన్నుకోబడటానికి అర్హత కలిగి ఉండటం
    డి. ఏ శాసన సభలోనైనా సభ్యత్వం కలిగి ఉండటం
26. **భారత రాజ్యాంగం గణతంత్ర రాజ్యం.. ఎందుకంటే?**
    ఎ. అందులో ఎటువంటి వంశ పారంపర్య అంశాలు లేవు
    బి. అది భారత ప్రజలకు సంబంధించింది
    సి. అది సవరించకూడనిది
    డి. అది పార్లమెంటుకు చాలా అధికారాలను ఇస్తుంది
27. **అతి పురాతనమైన హైకోర్టు ఏది?**
    ఎ. బొంబాయి, మద్రాసు హైకోర్టు
    బి. బొంబాయి, కలకత్తా హైకోర్టు
    సి. కలకత్తా, మద్రాసు హైకోర్టు
    డి. మద్రాసు, అలహాబాద్ హైకోర్టు
28. **భారతదేశంలోని అత్యంత పురాతన పార్టీ ఏది?**
    ఎ. భారతీయ జనతా పార్టీ
    బి. భారతీయ కాంగ్రెస్ పార్టీ
    సి. భారత కమ్యూనిస్ట్ పార్టీ
    డి. బహుజన సమాజ్ పార్టీ
29. **కింది వారిలో ఎవరు అతి తక్కువ కాలం రాష్ట్రపతిగా ఉన్నారు?**
    ఎ. శంకర్ దయాళ్ శర్మ
    బి. సర్వేపల్లి రాధాకృష్ణన్
    సి. జాకీర్ హుస్సేన్
    డి. రాజేంద్ర ప్రసాద్
30. **కింది వారిలో ఎవరు అతి తక్కువ వయస్సులో ప్రధానమంత్రి పదవిని చేపట్టారు?**
    ఎ. మొరార్జీ దేశాయ్
    బి. చరణ్ సింగ్
    సి. ఇందిరాగాంధీ
    డి. రాజీవ్ గాంధీ
31. **కింది వారిలో ఎవరు అతి ఎక్కువ కాలం (17 ఏళ్లు) ప్రధానమంత్రిగా ఉన్నారు?**
    ఎ. లాల్ బహదూర్ శాస్త్రీ
    బి. మొరార్జీ దేశాయ్
    సి. జవహర్‌లాల్ నెహ్రూ
    డి. ఇందిరా గాంధీ
32. **కింది వాటిలో ప్రాంతీయ పార్టీ కానిది ఏది?**
    ఎ. తెలుగు దేశం పార్టీ
    బి. తెలంగాణ రాష్ట్ర సమితి
    సి. తృణమూల్ కాంగ్రెస్
    డి. అకాలీదళ్
33. **పార్టీ ఫిరాయింపుల నిరోధక నిబంధన ఏ షెడ్యూల్‌లో ఉంది?**
    ఎ. 10వ షెడ్యూల్ — బి. 11వ షెడ్యూల్
    సి. 9వ షెడ్యూల్ — డి. 8వ షెడ్యూల్
34. **'స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం' అనేది కింది వాటిలో దేని నినాదంగా ఉంది?**
    ఎ. అమెరికా స్వాతంత్ర్య సంగ్రామం
    బి. ఫ్రెంచి విప్లవం
    సి. రష్యా విప్లవం
    డి. భారత స్వాతంత్ర్య సంగ్రామం
35. **భారతదేశంలో పార్లమెంట్‌లోని లోక్‌సభకు, రాష్ట్రాల శాసన సభలకు ఏ ప్రాతిపదికగా ఎన్నికలు జరుగుతాయి?**
    ఎ. అత్యధిక మెజారిటీ పద్ధతి
    బి. నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి
    సి. జాబితా పద్ధతి
    డి. హేర్ పద్ధతి
36. **భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణం ఆరు సూత్రాల పథకాన్ని సూచిస్తుంది?**
    ఎ. 370 — బి. 371
    సి. 371–డి — డి. 371–సి
37. **భారతదేశం స్వయంగా ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్న సంవత్సరం ఏది?**
    ఎ. 1942 — బి. 1945
    సి. 1950 — డి. 1940
38. **భారత రాజ్యాంగంలోని ఏ ప్రకరణను అనుసరించి రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించవచ్చు?**
    ఎ. ప్రకరణ 352 — బి. ప్రకరణ 354
    సి. ప్రకరణ 356 — డి. ప్రకరణ 36
39. **నగర పాలక సంస్థ అధిపతి ఎవరు?**
    ఎ. చైర్మన్ — బి. మేయర్
    సి. ప్రెసిడెంట్ — డి. కమిషనర్
40. **స్థానిక స్వపరిపాలన సంస్థలకు ఎన్నికలు నిర్వహించే అధికారం ఎవరికి ఉంటుంది?**
    ఎ. భారత ఎన్నికల సంఘం
    బి. రాష్ట్ర ఎన్నికల కమిషన్
    సి. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
    డి. జిల్లా కలెక్టర్
41. **భారత ప్రధాన న్యాయమూర్తిని ఎవరు నియమిస్తారు?**
    ఎ. రాష్ట్రపతి — బి. ప్రధాన మంత్రి
    సి. భారత ఎన్నికల సంఘం
    డి. సుప్రీంకోర్టు
42. **భారతదేశంలోని రాష్ట్రాల్లో దేనిలో పోర్చుగల్ సివిల్ కోడ్ ఇంకా అమల్లో ఉంది?**
    ఎ. ఢిల్లీ — బి. త్రిపుర
    సి. గోవా — డి. కేరళ
43. **కింది వాటిలో భారత రాజ్యాంగంలోని ఏ అధికరణం మద్యపాన నిషేధం గురించి ప్రస్తావించింది?**
    ఎ. అధికరణ 46 — బి. అధికరణ 47
    సి. అధికరణ 48 — డి. అధికరణ 49
44. **భారత ఉపరాష్ట్రపతిని తొలగించే తీర్మానాన్ని కింది వాటిలో దేనిలో ప్రవేశపెట్టారు?**
    ఎ. లోక్‌సభలో
    బి. రాజ్యసభలో
    సి. పార్లమెంట్ ఉమ్మడి సమావేశంలో
    డి. పార్లమెంట్‌లోని ఏదేని సభలో
45. **రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక చర్యలన్నీ ఎవరి ఆదేశాల పేరుతో నిర్వహిస్తారు?**
    ఎ. రాష్ట్రపతి — బి. గవర్నర్
    సి. ముఖ్యమంత్రి — డి. స్పీకర్
46. **భారత జాతీయ గీతం ఆలపించడం, పూర్తి చేయాల్సిన సరైన సమయం ఏది?**
    ఎ. 56 సెకన్లు — బి. 53 సెకన్లు
    సి. 52 సెకన్లు — డి. 58 సెకన్లు
47. **కింది వాటిలో ఏ కమిషన్ ఒక రాష్ట్రానికి గవర్నర్‌ను నియమించే ముందు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం తప్పనిసరిగా సంప్రదించాలని సూచించింది?**
    ఎ. మదన్‌మోహన్ పూంచి కమిషన్
    బి. సర్కారియా కమిషన్
    సి. మొదటి పరిపాలన సంస్కరణల కమిషన్
    డి. వెంకటాచలయ్య కమిషన్
48. **కింది వాటిలో భౌగోళికంగా భారతదేశంలో అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గం ఏది?**
    ఎ. మల్కాజిగిరి, తెలంగాణ
    బి. లడఖ్, జమ్మూ కశ్మీర్
    సి. బార్మర్, రాజస్థాన్
    డి. కచ్, గుజరాత్

జవాబులు

1.ఎ	2. బి	3.డి	4. ఎ
5.ఎ	6. బి	7.బి	8. బి
9. బి	10.సి	11.డి	12. సి
13.సి	14.బి	15.బి	16. బి
17.సి	18.సి	19.సి	20. సి
21.సి	22.బి	23.ఎ	24. సి
25.డి	26.ఎ	27.బి	28. బి
29.సి	30.డి	31.సి	32. సి
33.ఎ	34.డి	35.ఎ	36. సి
37.సి	38.సి	39.బి	40. బి
41.ఎ	42.సి	43.బి	44. బి
45.సి	46.ఎ	47.బి	48.బి